# ఉన్నత లక్ష్యాలే విజయానికి తొలి అడుగు



ప్రజాపక్షం/ సంగారెడ్డి : 2026 విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. శుక్రవారం పటాన్చెరు మండలం ముత్తంగిలోని మహాత్మ జ్యోతి బాపులే బీసీ బాలికల గురుకుల పాఠశాల ,కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ తరువాత ఉండే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధమవ్వాలని సూచించారు. విద్యార్థి జీవితంలో 9వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు అత్యంత కీలక దశగా పేర్కొన్నారు. ఈ సమయంలో కష్టపడి చదివితే భవిష్యతులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు ఆత్మవిశ్వాసం ,పట్టుదల ,క్రమశిక్షణ కూడా ఎంతో అవసరమని కలెక్టర్ వివరించారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 11 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


# సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/హనుమకొండ : సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా హనుమకొండ జిల్లాలో వైద్య ఆరోగ్య, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిబిరం,యోగ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరై ప్రారంభించి, స్వయంగా యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా మన భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, మన దేశంలో పుట్టిన యోగా విధానం నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రాముఖ్యత పొందిందన్నారు. యోగా దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.లండన్ వంటి విదేశీ నగరాల్లో కూడా చిన్నారులకు వారానికి ఒక రోజు యోగా తరగతులు నిర్వహించడం జరుగుతుండటం, యోగా ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు.ప్రత్యేకంగా మహిళలు, ముఖ్యంగా ముప్పై సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా యోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని, మందులపై ఆధారపడే అవసరం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానీమన్ జయంతి మరియు ఆయుష్ దినోత్సవం సందర్భంగా వడ్డేపల్లి పార్క్‌లో ఆ మహనీయుని చిత్ర పటానికి కలెక్టర్ పులమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉచిత హోమియో, ఆయుర్వేద వైద్య సేవలతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని కార్పొరేటర్ దాస్యం అభినయ భాస్కర్ ప్రారంభించగా, డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య ఆయుష్ వైద్య సేవల విశిష్టతను వివరించారు.అనంతరం వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మరియు ఆయుర్వేద మందులను అందజేశారు. ఈ శిబిరంలో మొత్తం 453 మంది రోగులకు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్, ఆయుష్ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్. మహేంద్ర కుమార్ , జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భాను కుమార్,డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, డాక్టర్ రజిత, డాక్టర్ శోభ, డాక్టర్ కిరణ్ కుమార్, ఫార్మసిస్ట్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాపక్షం/జనగామ : రక్తదానం ప్రాణదానంలో సమానం. అందుకే ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పిలుపునిచ్చారు. మంచి ఆరోగ్యం లక్ష్యంగా యోగా చేయాలని, దృఢమైన ఆరోగ్యానికి యోగా మంచి ప్రాణవాయువు అన్నారు. శుక్రవారం జనగామ కలెక్టరేట్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వయించగా మిని స్టేడియంలో ఆయుష్ దినోత్సవం సదర్భంగా యోగా ప్రదర్శణ నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం చేయడం ప్రాణదానంతో సమానమని, ఇది ఎంతో నిస్వార్థమైన గొప్ప మానవీయ సేవ అన్నారు. ఆరోగ్యవంతులైన వ్యక్తులు చేసే రక్తదానం ప్రమాదాల్లో, శస్త్రచికిత్సలకు, తీవ్రమైన వాధులతో బాధపడుతున్న వారికి ఉపయోగ పడుతుందన్నారు. రక్తదానం చేయడం వలన గుండె పోటు ప్రమాదం తగ్గుతుందని, శరీరంలో ఐరన్ స్థాయిలు అదుపులో ఉంటాయన్నారు. మెగా రక్తదాన శిబిరంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బందితో పాటు ఇతరులు 62 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మల్లిఖార్జున్‌రావు, డిసిహెచ్ఎస్ నరేంద్రశర్మ, మెడికల్ అధికారులు అన్వర్, దివ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఆయుష్ దినోత్సవం సందర్భంగా యోగా ప్రదర్శన**

99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య శాఖ ఆ ధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా హోమియోపతి ఆయుష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా ప్రదర్శన నిర్వయించారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచె మిని స్టేడియంలో ఈ యోగా కార్యక్రమం జరిగింది. యోగా శిక్షకులు అందరికి యోగా ప్రదర్శన చేయించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరు తమ రోజువారి జీవితంలో యోగా సాధనను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మల్లికార్జున్ రావు, రాజలింగం, విద్యాశాఖ ఏడి సత్యనారాయణమూర్తి, ఆయుష్ వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






48 కేసుల్లో రూ.10లక్షల విలువైన 1415 కేజీల కాపర్ వైరు చోరీ

రూ.6.70లక్షల నగదు, 3బైక్‌లు, 6 సెల్‌ఫోన్‌లు రికవరీ

సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీపెరుమాల్

# అంతర్ జిల్లా దొంగలను అరెస్టు చేసిన సిద్దిపేట పోలీసులు

ప్రజాపక్షం/సిద్దిపేట : ఉమ్మడి మెదక్, నల్గొండ, జనగాం, వరంగల్ జిల్లా ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ చోరీకి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి 6.70 లక్షల నగదు, 3పల్సర్ బైక్‌లు. 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పేరుమాల్ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ట్రాన్స్‌ఫార్మార్ కాపర్ దొంగలపై వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నందులాల్ గత 20 ఏండ్లుగా గ్యాస్ వెల్డర్‌గా పనిచేస్తూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో నివాసముంటున్నారు. గ్యాస్ వెల్డింగ్ చేస్తూ జీవనం గడుపుతున్న నందులాల్ మద్యంకు బానిసై డబ్బులు సులభతరంగా సంపాధించేందుకు హైదరాబాద్.ఉమ్మడి మెదక్, ఉమ్మడి నల్గొండ. వరంగల్ జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి కాపర్ వైర్‌ను దొంగిలించి అమ్ముకునే వారన్నారు. గతంలో పోలీసులు అరెస్టు చేసి జైలుకుపంపగా ఆగస్టు 2025లో జైలు నుండి విడుదలైనట్లు తెలిపారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైరు చేయాలని నిర్ణయించుకొని సిద్దిపేట జిల్లాలో 22 ప్రదేశాల్లో, జనగామ జిల్లాలో 17 ప్రదేశాల్లో, యాదాద్రి, భువనగిరి జిల్లాలో 5 చోట్ల, మెదక్ 2, వరంగల్‌లో 2, మొత్తం 48 కేసుల్లో చోరీలకు పాల్పడి 10.06 లక్షల విలువైన 1415 కేజీల కాపర్ వైరును చోరీ చేసినట్లు తెలిపారు. గురువారం రాత్రి పల్సర్ పై వస్తుండగా సిద్దిపేట జిల్లా వల్లం పట్ల వద్ద పోలీసులను చూసి పారిపోయే యత్నం చేయగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో నిందితుతు నందులాల్ ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైరును చోరీ చేసినట్లు అంగీకరించారు. అతని వద్ద నుండి 6.70 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిందితునికి కాపర్ వైర్ చోరీకి సహకరించిన హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ బాబ, బుద్దోల్ల రాములుగౌడ్, కాటినేని లక్ష్మణ్, సయ్యద్ అఖిల్, మహమ్మద్ నజీర్. బసంత్‌రెడ్డి , శ్రీనివాస్‌లు స్క్రాప్ షాపు నిర్వహిస్తున్నారు. వీరిని సిద్దిపేట పోలీసులు అరెస్టు చేసి మోటర్ బైక్‌లు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసులను చాకచక్యంగా ఛేదించిన సిపిఎస్ ఇన్స్‌పెక్టర్ రవీందర్ ప్రత్యేక బృందాన్ని సిపి రశ్మీ అభినందించారు.

## ఎంపి కావ్యకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని ఎంపీ గారి క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా ఫోన్ ద్వారా డాక్టర్ కడియం కావ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రజాసేవా స్ఫూర్తిని, యువ నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎంపీ డా॥ కడియం కావ్య ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తూ మరింత ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.ఇక రాష్ట్ర, కేంద్ర స్థాయి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అలాగే పలు సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల మధ్య నిత్యం ఉంటూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న యువ నేతగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు విశేష ఆదరణ పొందుతున్నారు. ఎంపీ నాయకత్వంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతోందన్నారు.

## ఎంపి కావ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన క్రిష్ణారెడ్డి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ వేముల క్రిష్ణ రెడ్డి శ్రీమతి, దంపతులు, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య పుట్టినరోజు సందర్భంగా, ఆమె నివాసంలో మర్యాదపూర్వక కలిసి, పుష్పగుచ్చం అందజేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు వారు తెలిపారు. ఆమెను ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, ఆ దేవుని ఆశీర్వదించమని వారు కోరారు.

## నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని తొర్రూరు, మేకల తండా, కొండాపురం గ్రామాలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలతో మరింత దగ్గరగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్‌లో జరిగే ఎన్నికలలో విజయాన్ని సాధించేందుకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లల బాల్య దశలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/హనుమకొండ:** అంగన్వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు సమాజానికి అమూల్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ పలు వినూత్న పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.శుక్రవారం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 117 మంది అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే శాసన మండలి సభ్యుడు బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు, చిన్నారుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఆరోగ్య భద్రత, పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా 38,000 పైచిలుకు అంగన్వాడీ టీచర్లకు రూ.54 కోట్ల వ్యయంతో స్మార్ట్ ఫోన్లు అందిస్తున్నామని, అందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలో 117 మందికి ఫోన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, పోతుల శ్రీమాన్, మానస, సంబంధిత శాఖ అధికారులు, ఆర్జేడీ,సీడీపీఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికి పునర్జన్మ, మరోఇద్దరికి కంటి చూపు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** గాంధీ నగర్ నివాసి సామాజిక కార్యకర్త ఇవి సతీష్ కుమార్ ఐదేళ్లుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ సమస్య తీవ్రత పెరగడంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం బ్రెయిన్ డెడ్ కాగా, జీవన్ దాన్ వైద్య బృందం అవయవదానంపై ఆయన భార్య అనురాధ, సోదరుడు సీనియర్ కాంగ్రెస్ లీడర్, రెడ్ క్రాస్ పాలక సభ్యులు ఇవి.శ్రీనివాస్ ఇతర కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు అంగీకరించగా కాలేయం, ఊపిరితిత్తులు సేకరించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి శస్త్ర చికిత్స ద్వారా అమర్చటంతో ఇద్దరికీ పునర్జన్మను ఇవ్వటం జరిగింది. నేత్ర దానం చేయడంతో ఇద్దరి అందులకు చూపును ప్రసాదించినట్లయింది. శుక్రవారం తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ సభ్యులు ధన్యజీవి అవయవ(ప్రాణ)దాత ఇవి సతీష్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి అవయవ దాన త్యాగం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బోనాల కిషన్, సతీష్ కుమారుడు అమీన్ రానా, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి, సామాజిక నిమ్మల శ్రీనివాస్, పద్మ, పరికిపండ్ల వేణు, జన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నగదు బహుమతి గెలుచుకున్న సాగంటి చిత్రం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జ్యోతి రావు పూలే, భీమ్ రావు అంబేద్కర్ జయంతుల సందర్భంగా జాషువా సాంస్కృతిక వేదిక ఎం బి వి కె ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్స్ నిర్వహిస్తున్న కుల రహితం సమాజ హితం వారోత్సవాల్లో భాగంగా కుల రహిత సమాజం అనే అంశంపై చిత్ర కళా పోటీలు నిర్వహించగా హనుమకొండ గోపాలపురానికి చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అధినేత డాక్టర్ మంజుల సాగంటి చేతిలో రూపుc దిద్దుకున్న చిత్రం ప్రోత్సాహక నగదు బహుమతి గెలుచుకుంది. ఈ నెల 11 వ తేదీన ఆమె వేసిన చిత్రం విజయవాడలో జరిగే ప్రదర్శన లో స్థానం సంపాదించుకుంది. అదే రోజు జరిగే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆమె బహుమతి అందుకోనున్నారు. ఈ గెలుపు ఆమెకి మరింత ప్రోత్సాహన్ని ఇచ్చిందని ఆమె సంతోషం వ్యక్తం చేసారు.

## ఘనంగా హోమియోపతి ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జయంతిని పురస్కరించుకుని హనుమకొండలోని అంజన హోమియో కేర్‌లో శుక్రవారం ప్రపంచ హోమియోపతి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, హోమియో అభిమానులు పాల్గొని హానిమన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ హోమియోపతి వైద్యం సహజసిద్ధమైన, సురక్షితమైన, దీర్ఘకాలిక వ్యాధులకు సమర్థవంతమైన చికిత్స విధానమని తెలిపారు. తక్కువ మోతాదుల్లో ఔషధాలు ఉపయోగించడం ద్వారా శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంపొందించడం హోమియోపతి ప్రత్యేకత అని వివరించారు.ప్రస్తుత కాలంలో జీవన శైలి మార్పుల కారణంగా పెరుగుతున్న అనారోగ్య సమస్యలకు హోమియోపతి ఉత్తమ ప్రత్యామ్నాయంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలు హోమియోపతి వైద్యంపై అవగాహన పెంపొందించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులకు ఔషధాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, రాజు, కిషోర్, వెంకట్, వెంకటస్వామి, యశ్వంత్ ప్రదీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రక్తపు బొట్టు..జీవితానికి మెట్టు



**ప్రజాపక్షం/నడికూడ:** హనుమకొండ జిల్లా నడికూడ మండల ప్రజా పరిషత్ యందు హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో నేడు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన హన్మకొండ జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ శేషాద్రి, అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం అనే కార్యక్రమం అనేది చాలా మంచి కార్యక్రమం అని నడికూడ ఎంపీడీఓ రామకృష్ణని అభినందించారు.నడికూడ మండల ఎంపీడీఓ రామకృష్ణ రక్తదానం చేశారు.అన్ని గ్రామాలలో సర్పంచ్ లు,వార్డు సభ్యులు,పాత్రికేయ మిత్రుడు,అధికారులు,ఫీల్డ్ అసిస్టెంట్ లు,కార్యాలయ సిబ్బంది,యువకులు,మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేశారు.లయన్స్ క్లబ్ హనుమకొండ అధ్యక్షులు రమేష్,పరకాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు,డా. పింగిలి విజయపాల్ రెడ్డి,రక్త దాతలకు వాటర్ బాటిల్స్, ఫ్రూట్స్,జ్యూస్,కోడిగుడ్లు,బిస్కెట్, అందజేశారు.రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ సౌజన్యంతో రక్తదాన దాతలు నుండి రక్తాన్ని సేకరించారు.ఈ రక్తదాన శిబిరాన్ని అన్ని గ్రామాల్లోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు అన్ని వర్గాలు ప్రజలు విజయవంతం చేశారని ఎంపిడిఓ రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ రవిబాబు,ఎంపీఓ మార్గవి రెడ్డి,మెడికల్ ఆఫీసర్ డా.స్వాతి,ఎంఈఓ హనుమంత రావు ఏపీవో,విద్యావతి,ఈసీ రజనీకాంత్,సీనియర్ అసిస్టెంట్ సరోజన అన్ని గ్రామాల సర్పంచ్లు,డాక్టర్లు అనూహ్య,వంశీ, కార్యదర్శులు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు యువకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో రేవూరి

**ప్రజాపక్షం/పరకాల:** శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేస్తూ ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగించుకొని చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.కళాశాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని అన్నారు.

## ఘనంగా ఎపి కడియం కావ్య జన్మదినవేడుకలు

**ప్రజాపక్షం/వేలేరు :** వరంగల్ ఎంపి కడియం కావ్య జన్మదిన వేడుకలను శుక్రవారం వేలేరు మండలకేంద్రంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి కడియం కావ్య దినం సంధర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు .ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి కడియం కావ్య నిండు నూరేల్లు ఆయురారోగ్యాలతో తులగుతూ వేలేరు మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ది చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ గ్రామ కమిటీ అధ్యక్షునిగా రాములు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ గానుగుపహాడ్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా తుపాకుల రాములు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఇరుగు సిద్దులు, లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా మహేందర్, రంగ్యా, రమేష్, నగేష్, జనరల్ సెక్రటరీగా మల్లేష్, జాయింట్ సెక్రటరీగా బాలరాజు, కోశాధికారిగా సంతోష్, కార్యదర్శులుగా రాజు, ప్రశాంత్, నరేష్, మురళి, గట్టయ్య, వెంకటయ్య, మల్లేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## అమీన్‌పేటలో చలివేంద్రం




**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలం అమీన్‌పేట(గుంటూరుపల్లె) గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ డెక్క ఎల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, బాటసారులు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనంన కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిలుపూరి దయాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, వార్డు సభ్యులు షేక్ లాలు, నకిరకంటి అరుణ, గై స్వప్న, పసులాది అశోక్, జంగా కృష్ణవేణి, సలుగు సుప్రియ, డెక్క భాస్కర్‌తో పాటు గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలికి కాంగ్రెస్ నేతల నివాళులు



**ప్రజాపక్షం/నెక్కొండః** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కందికట్ల పూలమ్మ అనారోగ్యంతో గురువారం రాత్రి ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆమె పార్థివ దేహాన్ని నెక్కొండ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్ చౌహాన్ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణలు సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పత్తిపాక గ్రామ సర్పంచ్ లావుడ్య సామ్యా నాయక్ బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉసిల్లపాటి రాజు, మాజీ అధ్యక్షుడు పసునూటి లక్ష్మీ నారాయణ, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చెరువు ముందరి తండాలో ఉపాధిహామీ పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండల చెరువు ముందరి తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ బుచ్చయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, మూడు జానీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూలీలకు పనుల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వాతావరణ అధికారులు తెలిపిన సూచనల మేరకు ఈ నెల 12 నుండి 22 వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండను న్న నేపథ్యంలో, ఉదయం వేళల్లోనే పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే తగినంత నీరు తాగుతూ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# వేసవిలో నీటి కొరత లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** వేసవిలో నీటి కొరత లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 19వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీలక్ష్మీ రామానంద్, స్థానిక వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌తో కలిసి మున్సిపల్ యంత్రాంగం పర్యటించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది సైడ్ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను, రోడ్డుకి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని, పారిశుద్ధం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో బోర్లు వేయించడం జరిగిందని, వాటికి మోటర్లు కూడా అమర్చడం జరిగిందన్నారు. వేసవికాలంలో వార్డులోని ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా, ఇబ్బందుల తలెత్తకుండా చూస్తామని సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత, వంట గదుల శుభ్రత, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌష్టికాహారం, స్వచ్ఛమైన నీటిని అందించాలని, పారిశుద్యం లోపించకూడదని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో 20వ కౌన్సిలర్ శ్రీరామోజు రోజా రాణి, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్, వార్డు జవాన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డు సాధించిన గీతాంజలి విద్యార్థి



**ప్రజాపక్షం/నర్సంపేట :** గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ వారు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో వివిధ రకాల నమూనాలను విద్యార్థులు రూపొందించి నేటి యువతరం సత్తాను చాటుతున్నారని, అందులో భాగంగా గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి ఎస్‌డి ఆసిఫ్ రూపొందించిన నమూనా స్నేక్ వైబ్రేట్ స్టిక్ ఇన్స్‌పైర్ ప్రాజెక్ట్ డిస్టిక్ లెవెల్‌లో అర్హత సాధించిందని గాను ప్రాజెక్టు రూపొందించడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ. 10వేల పారితోషకం తో పాటు ప్రశంసా పత్రం అందించినట్లు గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ సుబ్బారావు అన్నారు. శుక్రవారం సైన్స్ఇన్స్‌పైర్ అవార్డు సాధించేదుకు కృషిన విద్యార్థి ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతిభ కొలమానం అంటూ ఉండదని, అది ఏ విద్యార్థిలోనైనా ఉంటుందని, ఏదో ఒకటి సాధించాలనే తపన నుండి అది బయటపడి విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేరుస్తుందన్నారు. మునుముందు డిస్టిక్ లెవెల్ నుండి స్టేట్ లెవెల్ కి నీనమూనా చేరాలని విద్యార్థిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 12—22 మధ్య జాగ్రత్తలు పాటించాలని సూచనలు

**ప్రజాపక్షం/నెక్కొండః** రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 12 నుండి 22 వరకు ఎండల తీవ్రత అధికంగా ఉండనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని, బయటకు రావాల్సి వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు టిపిసిసి సభ్యుడు సుంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కీ అశోక్, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్, భారత రాష్ట్ర సమితి నేత మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, ఏబిటియూసి జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, తదితరులు సోషల్ మీడియా వేదికగా ప్రజలకు సూచనలు చేశారు. ఆయా పార్టీలు మిత్రుల వాట్సాఫ్ గ్రూపులలో షేర్ చేశారు. ఎండల ప్రభావం కారణంగా డీహైడ్రేషన్, సన్‌స్ట్రోక్ వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున తరచూ నీరు తాగుతూ ఉండాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని, మధ్యాహ్నం వేళల్లో బయట తిరగడాన్ని నివారించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం అభినందనీయమని పలు వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింత విస్తరించాలని వారు అభిప్రాయపడుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానంతో ఉపాధి కూలీల మనుగడకే ప్రమాదం

### 'విబి జి రామ్ జి' చట్టాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** దేశంలోని కోట్లాదిమంది వ్యవసాయ కూలీల గ్రామీణ ఉపాధి కార్మికుల మనుగడకే ప్రమాదకరంగా పరిణమించిన విబి జిరామ్‌జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి అమలు జరపాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలకు వలసలు వెళ్లకుండా కూలీలకు గ్రామాలలో పనులు కలిగించేందుకు మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి ఉన్నప్పుడు తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు ఉపాధి కలిగించి, వారి కుటుంబాలకు భరోసానిచ్చి, ఆత్మగౌరవం పెంచిందన్నారు. గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఉపాధి నిధులలో భారీ కోత విధిస్తూ కూలీల జీవితాలతో చెలగాటమాడుతున్నదని, చివరకు ఆచట్టాన్ని రద్దుచేసి విబిజిరామ్‌జి పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చి కూలీలకు తీరని ద్రోహం తలపెట్టిందన్నారు. గతంలో ఈ ఉపాధి పనులకు 90 శాతం నిధులు కేంద్రం, 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించేవని, నూతనంగా తెచ్చిన చట్టంతో 60 శాతం నిధులు కేంద్రం, 40శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని నిర్ణయించడంతో రాష్ట్రాలపై పెను భారం పడి చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడబోతుందన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ వలన వ్యవసాయ కార్మికులకు చిన్న, సన్న కారు, రైతులకు చేతివృత్తిదారులకు ఉపాధి కోల్పోయినందున, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాన్ని మార్చుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి అమలు జరిపేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో నిర్ణయం తీసుకొని పని హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు చేసిన పనులకు ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, మండుటెండలలో కార్మికులు పడుతున్న బాధలు వర్ణనాతీతమని, పని ప్రదేశాల్లో నీడ కోసం టెంటు, మంచి నీరు సౌకర్యం, మెడికల్ కిట్ మొదలైన కనీస సౌకర్యాలు కలిగించాలన్నారు. వడదెబ్బతో ఇతరత్రా ప్రమాదాలలో మరణించిన కూలీల కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలన్నారు.

**కూలీలకు ఇబ్బందికరంగా మారిన ఫేషియల్** జియో ట్యాగ్ ఆన్‌లైన్ హాజరును రద్దు చేయాలని, పట్టణాలలోని కార్మికులకు కూడా ఉపాధి పథకాన్ని విస్తరింపజేసి వారికి పనులు కలిగించాలని డిమాండ్ చేశారు. కోట్లాది మంది గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కలిగించే విషయంలో తక్షణమే కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకుంటే కూలీల పోరాటాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరానికి చెందిన పలువురు పేదల ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యానికి వెచ్చించిన మొత్తానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థికసాయం కోరుతూ సమర్పించిన దరఖాస్తులను మాజీ మంత్రి, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించి, అట్టి పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థికసాయం మంజూరు చేశారు. శుక్రవారం బస్వరాజు సారయ్య ఆయన నివాసంలో సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో 22 మంది లబ్ధిదారులకు రూ.16లక్షల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేర్కొంటూ, పేదలకు ఆర్థికసాయం అందించుటకు, వారి అభ్యున్నతికి పాటు పడదానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్, పిసిసి సభ్యులు నల్లగొండ రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, జన్ను రవి, దూరం సంపత్, జన్ను వరుణ్, బిల్లా శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోరంట్ల రాజు, యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షుడు ఎండి సలీం, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయండి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** భద్రకాళి బండ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి భద్రకాళి బండ్‌పై కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కలిసి 29వ డివిజన్ పరిధిలో భద్రకాళి బండ్‌పై జరుగుతున్న పనులను, అలాగే 12 మోరీల వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్, కలెక్టర్‌లు డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. అనంతరం పోతన నగర్‌లో కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను సందర్శించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రవికుమార్, డిఈలు రాజ్ కుమార్, సంతోష్ కుమార్, ఏఈ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇంటి వద్దే రేషన్ అందజేత



**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక గ్రామంలో రేషన్ షాప్ డీలర్ సేవాభావం ప్రశంసలు అందుకుంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ సరుకును ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో, గ్రామంలోని వికలాంగులకు ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నారు. ఆటోలలో దిగలేని వికలాంగుల వద్దకే స్వయంగా వెళ్ళి వారి వేలిముద్రలు సేకరించి రేషన్ బియ్యాన్ని అందజేస్తున్న డీలర్ చర్యను గ్రామస్తులు, మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాంటి సేవా దృక్పథం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ఈ విధమైన కృషి ఎంతో ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజాసేవే నా మార్గం
## బాధితునికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/మంగపేట :ములుగు జిల్లా మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామంలో ఇటీవల బైక్ యాక్సిడెంట్ అయి తీవ్రంగా దెబ్బలు తగిలిన బూర్గుల ప్రశాంత్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి సేవే నా లక్ష్యం ప్రజా సేవే మార్గం ధైర్యం అని చెప్పి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం నాలుగు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్ ఈ కార్యక్రమంలో బాడిశా నవీన్, శ్యాం ప్రసాద్, గోపి, సంతోష్, సిధార్థ్, మునిగేల మహేష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
### పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్‌పి సంకీర్త్

ప్రజాపక్షం/టేకుమట్ల:సాంకేతికంగా పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని భూపాలపల్లి ఎస్‌పి సిరిసెట్టి సంకీర్త్ అన్నారు. శుక్రవారం వార్షిక తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కనాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయాన సూచించారు.ప్రజలలో అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ,ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది తరచూ గ్రామాలను సందర్శించి గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించారు.మండలంలోని గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేయలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి సంపత్‌రావు, సిఐ మల్లేష్ యాదవ్,ఎస్ఐ అమూల్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ రజబ్ అలీ వర్ధంతి
### నివాళులర్పించిన సిపిఐ జిల్లా సమితి సభ్యుల ఎండి అబ్దుల్ రషీద్

ప్రజాపక్షం/మరిపెడ:తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,ఆరు సార్లు సిపిఐ పార్టీ ఎమ్మెల్యేగా పని చేసిన మహమ్మద్ రజబ్ అలీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన సేవలను స్మరించుకుంటు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ మహబుబాబాద్ జిల్లా మరిపెడలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రషీద్ మాట్లాడుతూ రజబ్ అలీ ఉపాధ్యాయుడిగా,జర్నలిస్టుగా ప్రజా సేవలో అజాత శత్రువుగా ఎదిగి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సుజాత నగర్ ఎమ్మెల్యేగా ఐదు సార్లు,ఖమ్మం ఎమ్మెల్యేగా ఒకసారి ఎన్నికై ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారని,సోంత ఇల్లు కూడ లేకుండా జీవించిన ఆయన మరణించే సమయనికీ కేవలం రూ.25 వేల రూపాయల బ్యాంకు బ్యాలెన్స్ కలిగి ఉండి,తన నిదరంబర జీవితాన్ని యన రాజకీయ రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ప్రజాపక్షం/మంగపేట :రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి సోమయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వివేకా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క నాయకత్వంలో రైతులకు వ్యవసాయ రంగానికి అనేక రకాల పథకాలను వేలాది కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పౌరసరపల అధికారి సయ్యద్ షా పైసల్ హుస్సేని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కృష్ణవేణి, పౌరసరఫరాల డిప్యూటీ తతహసీల్దార్ విజయ్ కుమార్, తహసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో బద్రు నాయక్, ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ టీవీఆర్ సూరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, జిల్లా లారీ ఓనర్స్ ప్రెసిడెంట్ రాంబాబు, వ్యవసాయ అధికారి చేరాలు ఏఈఓ భావన, జిపిఓ కృష్ణవేణి, ఐకెపి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రతీ కార్యకర్తకూ సమ న్యాయం చేస్తుంది
### రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు



ప్రజాపక్షం/మహాదేవపూర్:కాంగ్రెస్ పార్టీ కష్టపడే ప్రతీ కార్యకర్తకు సమ న్యాయం చేస్తూ పార్టీలో గుర్తింపునిస్తుందని మాజీ ఎంపిటిసి,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుతోట సుదాకర్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా తనపై నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకు త్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌పార్టీలో నమ్మకంగా పని చేసిన తనకు ఎంపిటిసిగా అవకాశం కల్పించారని తెలిపారు.ప్రస్తుతం జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం లభించిందని దీంతో పార్టీలో నిస్వార్థంగా పనిచేసిన వారికి సమయానుకూలంగా తగిన గుర్తింపు లభిస్తుందని తమ ప్రియతమ నాయకుడు శ్రీధర్ బాబు ప్రతీ కార్యకర్తకు సమ న్యాయం చేస్తారని తెలిపారు.పదవులు ఆశించకుండా పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని ప్రజా సేవకు యువత ముందుకు రావాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేందుకు నాయకులు కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్,జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కీర్తి రెడ్డి



ప్రజాపక్షం/భూపాలపల్లి :కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రెండున్నర సంవత్సరాలు గడిచిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కీర్తి రెడ్డి విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు లో ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు కాలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రజలను నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పటికీ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, భారత రాజ్యాంగ రూపకర్తగా ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునెందర్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు గీస సంపత్, గణపురం మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు, నాయకులు మీనం తిరుపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులు దళారులను నమ్మి మోసపోవదు



ప్రజాపక్షం/తొర్రూరు : మొక్కజొన్న రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్నలు విక్రయించి మద్దతు ధర పొందాలని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు వ్యవసాయ మార్కెట్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మొక్కజొన్నలు క్వింటాల్‌కు రూ.2400ల మద్దతు ధర అందిస్తుందని, 14శాతం తేమతో మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకువచ్చి వారం రోజుల్లోనే డబ్బులు పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రానికి మొక్కజొన్నలు తీసుకువచ్చే రైతులు పంట సాగు ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుగులోతు భట్టునాయక్, డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, సామ రాంమూర్తి, విశ్వనాథ్, భాస్కర్‌రెడ్డి, గోపాల్‌నాయక్, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో సర్పంచ్ కు సన్మానం

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ఉపాధ్యక్షులు సుల్తాన్ యూనియన్ నాయకులు సత్యనారాయణ, సంతోష్, వెంకటస్వామి, రజాక్, సుకుమార్, దీన్ మహమ్మద్ తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

ప్రజాపక్షం/మహాదేవపూర్:తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మద్ద మధు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ లో ప్రతీ కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని దానిక తాను నిదర్శనమని తెలిపారు.గత నాలుగు దశాబ్దాలుగా నిస్వార్థంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని పదవులు ఆశించకుండా పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని తెలిపారు.తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ట్రైడ్ కార్పోరేషన్ చైర్మెన్ ఐత ప్రకాష్ రెడ్డి,కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్,జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాపక్షం,/ తొర్రూరు : పేద బిడ్డల కోసం క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తూ విద్యాబుద్ధులు నేర్పిన ఆదర్శ ఉపాధ్యాయుడు రాయలు మృతి చెందడం బాధాకరమని తొర్రూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాదేవి అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తాళ్లూరి రాయలు ఇటీవల అకాలంగా మృతి చెందడంతో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని బాధిత కుటుంబ సభ్యులను సహచర ఉపాధ్యాయులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాయలు సతీమణి సరస్వతి, కుమారుడు శరత్‌చంద్రలను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంకితభావం కలిగిన ఉపాధ్యాయుడు రాయలు అని, మృతుని కుటుంబానికి ఉపాధ్యాయ సమాజం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుంటుక యాకయ్య, దర్గా హుస్సేన్, విమలాదేవి, రేణుక, రోజా, మమత, పల్లవి, సీఆర్పీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లను తహశీల్దార్‌తనిఖీ

ప్రజాపక్షం,/ తొర్రూరు : గ్యాస్ సిలిండర్ కోసం ఎవరూ ఆందోళన చెందవద్దని సరిపడా సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని తొర్రూరు తహశీల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని దుబ్బతండాలో ఉన్న భారత్ గ్యాస్ గోదామును తహశీల్దార్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతూ స్టాకు వివరాలను, పంపిణీ చేసే ట్రాలీ ఆటోల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ తొర్రూరు ప్రాంత ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని అందరికి సరిపడా గ్యాస్ సిలిండర్ల స్టాక్ ఉందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ కోసం లబ్ధిదారులు బుక్ చేసుకున్న పది రోజుల్లోనే గ్యాస్ ఏజెన్సీ వారి ఇంటికి తీసుకువచ్చి ఇస్తారని చెప్పారు. బుధవారం, గురువారం రెండు రోజులు ట్రాలీ ఆటోలు కొంత మేర మరమ్మతు కారణంగా ఆలస్యమైందని, ప్రస్తుతం ఇతర ఆటోలను డ్రైవర్లను మాట్లాడి గ్యాస్ సిలిండర్లను సకాలంలో అందించేందుకు నిర్వాహకులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్న పది రోజుల నుంచి ఎనిమిది రోజుల్లోగా ఇంటికి గ్యాస్ సిలిండర్‌ను సిబ్బంది తీసుకువస్తారని తెలిపారు. గ్యాస్ సిలిండర్‌ల కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. ఈ తనిఖీలో ఆర్ఐ చిన్ని వెంకటేశ్, జీపీఓ విజయ్‌కుమార్, శ్రీనివాస్, భారత్ గ్యాస్ కార్యాలయ సిస్టం ఆపరేటర్ సునీల్, సిబ్బంది ఉన్నారు.

## తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

### జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

**ప్రజాపక్షం/రామాయంపేట :** వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కాట్రియాల గ్రామంలో పర్యటించిన ఆయన గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. నర్సరీ, మార్కెట్ యార్డ్, డ్రైనేజి వ్యవస్థ, అసంపూర్తిగా నిలిచిపోయిన పంచాయతి భవనాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి త్వరితగతిన బిల్లులు మంజూరు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ఉంటుందని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచు కొత్త స్రవంతి రాజేందర్‌గుప్తా, ఉప సర్పంచు బాబునాయక్, పంచాయతి కార్యదర్శి ధనలక్ష్మీ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు గొప్పవరం సిఎంఆర్ఎఫ్ : మల్లేశంగౌడ్

**ప్రజాపక్షం/కొల్చారం :** అత్యవసర వైద్య చికిత్స ఖర్చుల భారం నుంచి పేద ప్రజలను ఆదుకునే ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరంగా నిలుస్తుందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్ తెలిపారు. కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన బ్యాగరి అశోక్ ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు అతనికి వైద్యం కోసం, వచ్చిన ఖర్చులు నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును నర్సాపూర్ కాంగెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మల్లేశం గౌడ్ చేతుల మీదుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్, విటల్ గౌడ్, శ్రీరాములు, దాస్ గౌడ్, అరిగే రమేష్, పెంట్యా నాయక్ , మల్లేశం, శేఖర్, సత్యనారాయణ,రాజు కిష్టాపూర్ తో పాటు తదితరులు ఉన్నారు.

## పాపన్నపేట ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ముదిరాజుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పాపన్నపేట మండల ముదిరాజ్ నాయకులను శుక్రవారం పాపన్న పేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, ముదిరాజులను బిసిడి నుండి బిసిఎలోకి చేరుస్తామన్న ఎన్నికల హామీని తుంగలో తొక్కడం అన్యాయమన్నారు. గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ నాయకులను, ముదిరాజ్ ప్రజలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముదిరాజ్ హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం అప్రజాస్వామికమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కొత్తూరి శ్రీనివాస్, పుట్టి కిరణ్, కుర్తివాడ, దుర్గయ్య, దారబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే గొప్పవరం ఆరోగ్యమే

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ ప్రస్తుత పరిస్థితిల్లో పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని అందించడమే పెద్ద ఆస్తి అని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వెల్లడించారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పిల్లలకు బారసాల, అన్న ప్రాసనం, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను చేపట్టారు. అలాగే అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం తరఫున మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఆహార విషయంలో జాగ్రత్త వహిస్తూ పోషకాహారాలను తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంపాదించిన ఆదాయంలో 40 అనారోగ్యాలకు ఖర్చు చేస్తున్నామని, ఆరోగ్యంవంతమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించాలని, అవి పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. గుడ్లు, బాలామృతం లాంటి పోషకాహారాలను అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నారని వాటిని సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. గ్రామసర్పంచ్ స్రవంతి కరుణాకర్, డీడబ్ల్యుఓ హేమా భార్గవి, డీఆర్డిఓ శ్రీనివాసరావు, ఏపీవో అంజిరెడ్డి, ఏపీఎం సంగమేశ్వర్, మెడికల్ ఆఫీసర్ రఘువరన్, వార్డ్ మెంబర్లు కరీముద్దీన్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల వ్యాప్తంగా 'పోషణ్ పక్వాడ' పక్షోత్సవం



**ప్రజాపక్షం/వెల్దుర్తి :** వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్లు ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన పోషణ్ పక్వాడ పక్షోత్సవం శుక్రవారం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే గర్భిణీలు పాలిచ్చే తల్లులకు ప్రత్యేకంగా జీరో నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పోషకాహారం ఎదిగే పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహార అందించాలని సూచించారు. జింకు ఫుడ్డు పూర్తిగా మానేయాలని అన్నారు ఆకుకూరలు సీజన్లో దొరికే పండ్లు ఆకుపచ్చగా పసుపు పచ్చగా ఉండే ఆకు కూరగాయలను ఎక్కువగా పిల్లలకు ఇవ్వాలని సూచించారు. పిల్లల ఎదుగుదలలో సమస్యలు ఉన్నట్లయితే సరైన ఎత్తుకు తగిన బరువు వయసుకు తగిన ఎత్తు లో ఏమైనా లోపాలుంటే ప్రతి నెల అంగన్వాడి కేంద్రంలో బరువు ఎత్తులు తీసి తక్కువ బరువుతో ఉంటే వారికి బాలామృతం ప్లస్ ఇవ్వటం జరుగుతుందని సూచించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి పోషణ పక్వాడ సమాచారం అందించే విధంగా కృషి చేస్తామన్నారు. పోషణ్ బి లాంటివి నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నారుల తల్లిదండ్రులు ఏఎన్ఎం ఆశ పాల్గొన్నారు.

## బొమ్మా,బొరుసు ఆడుతున్న 7గురిపై కేసు నమోదు

### 3485 రూపాయల నగదు, 6 చరవాణిలు స్వాధీనం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** బొమ్మ బొరుసు ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

శుక్రవారం పోడ్చెన్ పల్లి శివారులో కొందరు బొమ్మ బొరుసుఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బంది తో తనిఖీలు నిర్వహించగా, కొంతమంది వ్యక్తులు బొమ్మ బొరుసు జూదం ఆడుతున్నట్లు గుర్తించి వెంటనే వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 3 వేల నాలుగు వందల ఎనబైఐదు రూపాయల నగదు తో పాటు 6 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బొమ్మ బొరుసు, జూదాలకుపాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జూదం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు సమాజంలో చెడు ప్రభావం పడుతుందని తెలిపారు.

మండలం లో ఎక్కడైనాజూదం ఆడినా, జూదం నిర్వహించినా వెంటనే పాపన్న పేట పోలీసులకు సంచారం అందించాలని ప్రజలను కోరారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్‌గుప్తా

**ప్రజాపక్షం/రామాయంపేట :** రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయాలు జరుపాలని కాట్రియాల సర్పంచు కొత్త స్రవంతి రాజేందర్‌గుప్తా పేర్కొన్నారు.

శుక్రవారం మండల పరిదిలోని కాట్రియాల గ్రామంలో ఐకేపి అద్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉపసర్పంచు బాబునాయక్‌తో కలిసి ప్రారంబించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందన్నారు. దాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిభిరాన్ని సర్పంచు ప్రారంబించారు. పశువులకు సోకే గాలికుంటు వ్యాది నివారణకు ప్రభుత్వం ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. పశుపోషకులు తమ పశువులకు టీకాలు వేసి వ్యాదుల బారినుండి కాపాడుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీసీ విజయలక్ష్మీ, వివోఏలు కమ్మరి శ్యామల, రాజుతో పాటు కమ్మరి రమేష్‌చారి, సుదాకర్‌రెడ్డి, దుర్గానాయక్, బాబు, సిద్దరాములు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సమన్వయ కమిటీ సభ్యుల అరెస్ట్

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** తెలంగాణ ముదిరాజ్ మహాసభ పిలుపు మేరకు పెద్ద శంకరంపేట ముదిరాజ్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ భవన్ ముట్టడికి బయలుదేరిన నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అక్రమ అరెస్టుపై ముదిరుజ్ సమన్వయ సమితి సభ్యులు మాట్లాడుతూ గత ఎన్నికల నుంచి బీసీఏలోకి మారుస్తామని బీసీ డిక్లరేషన్ లో చెప్పిందని అన్నారు. ఇచ్చిన మాటను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాటను నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని ముదిరాజ్ సమన్వయ సమితి సభ్యులు హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సభ్యులు ఉన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అధికారులు

**ప్రజాపక్షం/రేగోడు :** మండలంలోని రేగోడ్ చౌదరిపల్లి కోత్వాల్ పల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్తు రెడ్డి, ఎంపీడీవో సీతారామవ్వ, ఏపీఎం సాయిలు, అగ్రికల్చర్ భూలక్ష్మి, రైకోడ్ పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరావ్, వట్టిపల్లి మార్కెట్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, మాజీ కోఆప్షన్ చోటు మియా, మాజీ ఎంపిటిసి నరేందర్, కోత్వాల్ పల్లి సర్పంచ్ సంగమ్మ, చౌదర్పల్లి సర్పంచ్ సురేందర్, మల్లికార్జున్, ఐకెపి రాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## జగదాంబ సేవాలాల్ మహరాజ్ ఆలయానికి రూ.60వేల విరాళం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం బీమ్లతండాలోని జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ అభివృద్ధికి గూడురు గ్రామానికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీగురుపీఠం ఛైర్మన్ రూ. 60వేల విరాళాన్ని గిరిజనులకు అందజేశారు. ఈ సందర్భంగా గిరిజనులు అడిగిన వెంటనే ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాత శివకుమార్‌గౌడ్‌ను శాలువాతో గిరిజనులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యంకుమార్‌గౌడ్, తండానాయకులు బుచ్చనాయక్, సర్పంచ్ లక్ష్మి దుర్గ్యనాయక్, మాజీ సర్పంచ్ చెన్నానాయక్, రమేష్‌నాయక్, నరేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## హాస్టల్ వసతులు సరిగాలేవని రోడ్డెక్కిన నర్సింగ్ విద్యార్థులు

### వంద మందికి ఒకటే టాయిలెట్ ఉందని ఆందోళన

**ప్రజాపక్షం/మెదక్ :** వంద ఇరవై మందికి ఒకే టాయిలెట్ ఉందని దాన్ని శుభ్రం చేయకుండా కంపు కొడుతుంది... పాడైన భోజనం పెట్టీ పస్తులు ఉంచుతున్నారు.. గదుల్లో పాములు వస్తున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహించిన నర్సింగ్ విద్యార్థినిలు రోడ్డెక్కి ఆందోళన చేసిన ఘటన మెదక్ పట్టణంలో శుక్రవారం జరిగింది. మెదక్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతం. విద్యార్థినిలు మాట్లాడుతూ 120 మందికి ఒకే టాయిలెట్ అందులో వెళ్దామన్న శుభ్రం చేయకపోవడం వల్ల కంపు కొడుతుందని మండిపడ్డారు. అయినా ఓర్చుకొని ఉన్నా రుచి పచి లేని పాడైన భోజనం పెట్టీ పస్తులు ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ విద్యార్థి నర్సింగ్ కోర్సులో చేరేందుకు జాయినింగ్ రుసుము రూ. 20 వేలతో పాటు మెస్ చార్జీ కింద నెలకి రూ.6 వేలు విద్యార్థుల వద్ద వసూలు చేస్తున్నట్లు తెలిపారు. కానీ ప్రతి నెల డబ్బులు తీసుకున్న నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఒకే టాయిలేట్ లో అందరూ వెళ్లితే ఎలా ఉంటుందని ప్రశ్నించారు. కనీసం టాయిలెట్లు కూడా శుభ్రం చేయించడం లేదని, అపరిశుభ్రత ఫోటోలు చూపించారు. హాస్టల్లో అర్ధరాత్రి పాములు వస్తుంటాయని చెప్పినా ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న ఎంఆర్ఓ లక్ష్మ ణ్ బాబు, డిఎస్పి ప్రసన్న కుమార్ సిబ్బందితో విద్యార్థుల దగ్గరకు వెల్లి వారికి నచ్చజేపి కలెక్టర్ తో మాట్లాడేందుకు బస్సులో విద్యార్థులను కలెక్టర్ కార్యలయంకు తరలించారు. విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారించనున్నట్లు తెలిసింది.

## హిందూ సమ్మేళనానికి ఆహ్వానం

### ఆర్ఎస్ఎస్ సేవక్ పాండురంగారెడ్డి

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** హిందువుల ఆత్మ గౌరవం ధర్మం, సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా హిందూ సమ్మేళనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యంగా ముందుకు తీసుకెళ్లడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ సమ్మేళనం జరుగనున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో హిందూ ధర్మానికి ఎదురవుతున్న అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందించనున్నారు. హిందూ సమాజం పట్ల గౌరవభావం నైతికత సేవాగుణం , వంటి విలువలను బలపరిచే విధంగా ఉపన్యాసం ఉండనుంది. ఈ హిందు సమ్మేళనం 14042026 తేదీన ఉదయం 10.00 గంటలకు కొండాపూర్ మండలం మందాపూర్ పార్వతి పరమేశ్వర దేవాలయం ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హిందూ భక్తులు వివిధ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సేవక్ మునుగాల పాండురంగారెడ్డి తెలిపారు.



## చిరు వ్యాపారుల జోలికి వెళ్ళకండి

### టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలో రోడ్డు పక్కన చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ వాటి పైనే ఆదారపడి జీవిస్తున్న చిరు వ్యాపారుస్థుల జోలికి వెళ్ళోద్దంటూ టీపీసీసీ వర్కింగ్ జగ్గారెడ్డి సూచించారు. రోడ్డు పక్కల గల డబ్బాలు, పండ్ల బండ్లు ,తోపుడు బండ్లు పాన్ డబ్బాలు పాని పూరి బండ్లు ,పాస్ట్ పుడ్ డబ్బాలు ,పువ్వుల బండ్లపై బ్రతికే పేదల జోలికి వెళ్ళోదని వారిని ఇబ్బంది పెట్టోదని, డబ్బాలు తియ్యోద్దన్నారు. ఒక వేళ వెళ్లవలిసి వస్తే ముందుగాన దృష్టికి తెచ్చిన తరువాతే వారి వద్దకు వెళ్ళాలి అని మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన కౌన్సిలర్లకు , పోలీసులకు సూచించారు.

## పిల్లుట్లలో పోషణ్ పక్వాడ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషక పక్వాడ కార్యక్రమాన్ని సర్పంచ్‌ల ఫోరం మండల అద్యక్షులు , పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళీగౌడ్, అంగన్‌వాడీ టీచర్ కమ్మరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు, బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంధ్రంలో అందించే పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు రాఘవరెడ్డి, వార్డు సభ్యులు పిల్లి మధు, శైలేందర్‌కుమార్, యువ నాయకులు పెద్దపులి సతీష్, పిల్లి మధు, రవీందర్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా కెపిస్ పిపి 4వ స్నాతకోత్సవం

### ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ పూర్వ సిఇఒ

### నలుగురు ప్రతిభావంతులకు బంగారు పతకాలు బహుకరణ



**ప్రజాఫక్షం/పటాన్‌చెరు :** కౌటిల్య స్కూల్ ఆప్ పబ్లిక్ పాలసీ తన నాలుగో స్నాతకోత్సవాన్ని ఏప్రిల్ 10,2026 న హైదరాబాదులోని గీతం డిమ్డ్ విశ్వవిద్యాయంలో ఘనంగా నిర్వహించిది ఈ కార్యక్రమం ఒక లాంచన ప్రాయ విద్యా ఊరేగింపు (ఆకడమిక్ ప్రోసషన్) తో ప్రారంభమైన సందర్భానికి తగ్గ గౌరవ ప్రదానమైన వాతావరణాన్ని కల్పించింది. ఈ వేడుకలో నీతి ఆయోగ్ పూర్వ కార్యనిర్వహణాదికారి భారత దేశపు జి. 20 షెర్పా అమితాబ్ కాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో ఆయన నూతన ఆవిష్కరణలు సమగ్రత దేశ నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తూ ప్రజావిధానం ,పరిపాలకు అర్థవంతంగా దోహదపడాలని పట్టుభద్రులైన విద్యార్థులను ప్రేరిపించారు. క్షేత్ర స్థాయి పరిపాలన ప్రాముఖ్యతతను హైలైట్ చేస్తూ బారత దేశ సమాఖ్య నిర్మాణంలో కీలకమైన రాష్ట్రాలు ,జిల్లాలతో మమేకమవ్వాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. తయారి రంగంలో వాటాను పెంచడం, వ్యాపార వ్యయాన్ని తగ్గించడం ద్వారా భారత దేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. జన విశ్వాస్ కు ప్రాదాన్యతనిస్తూ ఎగుమతులను పెంచడానికి భారతదేశ ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగు పరచడానికి విశ్వాసాన్ని బలపేతం చేయడం ,వ్యాపారపరిస్థితులను మెరుగుపరచడం చాలా కీలకమన్నారు. భారత జనాభాలో దాదాపు 46 శాతం మంది వ్యవసాయంపై ఆదారపడి ఉన్నారని పేర్కొంటు వ్యవసాయ ఉత్పాదకతను మెరుగు పరచడం యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించారు. ప్రపంచ ప్రమణాలతో భారత దేశ వ్యవసాయ పారిశ్రామిక పనితీరును బేరీజు వేసుకోవాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు. బలమైన ఆవిష్కరణ వ్యవస్థ కోసం పిలుపునిస్తూ ,పరిశోదన అభివృద్ధి ప్రోత్సహించాలని స్టాంప్ట్ లకు మద్దతు ఇవ్వాలని రిస్క్ క్యాపిటల్ ను పొందేందుకు వీలు కల్పించాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని భారత దేశ ఆశయాన్ని ప్రముఖ్యంగా ప్రస్తావించారు. పట్టభద్రుల అశావాదంతో నూతన ఆవిష్కరణతోదేశ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చారు.

# ముది రాజులను ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులను బిసి డి నుండి బిసి ఏ లోకి ప్రభుత్వం వెంటనే మార్చేలా చర్యలు తీసుకోవాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనకంటి భూమయ్య, ప్రధాన కార్యదర్శి బాదిన బేతయ్య లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ముదిరాజుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ముదిరాజ్ సంఘం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. సందర్భంగా మాట్లాడుతూ, సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ కులాన్ని ఇప్పటివరకు ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని అడుగుతే అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ముదిరాజులను రాజకీయంగా అనుకొదొక్కాలని చూస్తే సహించేది లేదని, ముదిరాజ్ జాతి సంక్షేమం మరింత ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ఇచ్చిన మాటను నెరవేర్చాలని, బీసీ డీ నుండి బీసీ ఏ లోకి ముదిరాజులను చేర్చాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కొన్నాళ్ల బుచ్చయ్య, దొంత లక్ష్మయ్య, బోయిని సత్తయ్య, కళాయి శ్రీనివాస్, మురారి చిన్న రాములు, బోయిని బాగయ్య, కాటి లక్ష్మణ్, బోయిని బేతాయ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** జిహెచ్ ఎంసి పరిదిలోని ఆర్సీపురం మండలం మార్క్స్ నగర్ ఇక్రిసాట్ కాలనీలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య హౌసింగ్ పీడీ చలపతి రావు తో కలిసి పర్యటించారు. ఈ సందర్బంగా కాలనీవాసులతో ప్రత్యేక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బస్తివాసులు స్వచ్ఛందంగ ముందుకు రావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జి ప్లస్ 5 ప్యాటర్స్ లో ప్లాట్లపై ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్నసదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంలో పూర్తి సహకారం అందిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ పథకంపై కాలనీ వాసులు, సానుకూలంగా స్పందిస్తూ ఇళ్ల నిర్మాణానికి ముందుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి పురం తహసీల్దార్ సంబందిత అధికారులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రైతులు జాగ్రత్తగా ఉండాలి : ఎస్సై పోచయ్య



**ప్రజాపక్షం/రేగోడు :** వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని రేగోడ్ ఎస్సై పోచయ్య అన్నారు శుక్రవారం 'ప్రజాపక్షం'లో మెయిన్‌లో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. రేగోడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామా శివారులో చిరుత కలకలం కథనానికి అధికారులు పరిశీలించారు. చిరుత దాడిలో చనిపోయిన లేగ దూడ అవయవాలను ఎస్సై పోచయ్య పరిశీలించారు రైతు జంగా సంగమేశ్వర్ ఇంటి వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు రైతులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేటపుడు గుంపులుగా వెళ్లాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై పోచయ్య గ్రామస్తులకు తెలిపారు

## నిరుపేద ఇంటి నిర్మాణానికి రూ.25 వేలు ఆర్థిక సహాయం

### గొప్ప మనసు చాటుకున్న పడమటి అనంత్‌రెడ్డి



**ప్రజాఫక్షం/కొండాపూర్ :** తల్లి దండ్రులను కొల్పోయిన యువకుడికి చేయూత నిచ్చిన గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడు తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా నివస్తున్నాడు. యువకుడు నివసిస్తున్న ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరకుంది. ఉండటానికి వీలుగా లేకుండా ఉందన్న విషయం తెలుసుకున్న గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి ఆ యువకుడికి ఇంటికి వెళ్లి పరిశీలించి ఇల్లు మరమ్మతు చేసుకునేందుకు గాను రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తన దాతృత్వాని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్ యొక్క మానవత్వాన్ని ప్రశంసించారు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం ఎంతో గొప్ప విషయం అని కొనియడారు.



## మహాలక్ష్మి న్యూట్రల్ సాల్వెంటు పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

**ప్రజాఫక్షం/హత్నూర :** జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిదిలోని మహాలక్ష్మి న్యూట్రల్ సాల్వెంటు పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పారిశ్రామిక వాడలోని న్యూట్రల్ సాల్వెంటు పరిశ్రమలో ట్రై టెక్ క్లోరైడ్ బ్యాచి పదార్థాన్ని తీస్తుండగా వత్తిడి ఎక్కువ కావడంతో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసీ పడడంతో చుట్టూ ప్రక్కల ప్రాంతాలకు దట్టమైన పొగ ఆలుముకుంది . దట్టమైన పొగను చూసి చుట్టూ ప్రక్కల ప్రజలు భయాందోలనకు గురయ్యారు. దట్టమైన పొగ మంటలను ఆర్పేందుకు చుట్టూ ప్రక్కల పరిశ్రమల కార్మికులు ప్రయత్నించారు. ఈ ఘటనలో ఏలాంటి ప్రాణ నష్టం జరగలేదు , పరిశ్రమల్లో కోటీ రూపాయ వరకు నష్టం జరిగినట్లు పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ మల్లీ మార్జిన్ తెలిపారు. పరిశ్రమలో కొన్ని లోపాల వల్లనే ప్రమాదం వాటిల్లినట్టు పలువురు అభిప్రాయ పడ్డారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై అధికారులకు ఫిర్యాదు

ప్రజాఫక్షం/కొండాపూర్ : కొండాపూర్ మండలంలోని మునిదేవుని పల్లి గ్రామ పంచాయతీ నిదులను దుర్వినియోగం చేస్తూ సొంత అవసరాలకు ఉపయోగించుకున్న వారిపై మునిదేవుని పల్లి గ్రామస్థులు శుక్రవారం కలెక్టర్ డిపిఓ ,ఎంపిడిఓలకు పిర్యాదు చేశారు. గ్రామంలోని మంచినీటీ తాగు అవసరాలకు ఉపయోగించే పీర్లబావి రిపేరు పనులు చేస్తామని ముందస్తుగా పది రోజుల క్రితమే 15వ ఆర్థిక సంఘం రూ. 7.25 లక్షలను కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలోకి మార్చినట్టు తెలిపారు. సర్పంచ్ డప్పు కృష్ణ, ఉప సర్పంచ్ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కిషోర్ అందరూ కలిసి గ్రామంలో ఏలాంటి అభివృద్ధి పనులు చేయకుండా సొంత ఖాతాలోకి డబ్బులు జమ చేసుకున్నారని అన్నారు. ప్రజా ధనాన్ని నిర్వీర్యం చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామాభివృద్ధికి సహకరించాలని అధికారులను గ్రామస్థులు కోరారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/రేగోడు :** మహనీయుల జయంతి ఉత్సవాల సభ ఈనెల 13న జోగిపేట శ్రీరామ ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజ్ అన్నారు శుక్రవారం రేగోడ్ గాంధీ చౌక్ వద్ద మహనీయుల జయంతి ఉత్సవాల సభ కరపత్రాలను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలో నివసించే ప్రజలకు ఎలాంటి దుర్వాసన రాకుండా ఇబ్బందులు లేకుండా పారిశుధ్య పనులు సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ ఆదేశాల మేరకు కార్యదర్శి పి రఘు ఆధ్వర్యంలో పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సైట్ అనేది చెత్తా చెదారం, త్రాగునీరు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడడమే మా లక్ష్యమన్నారు. అలాగే పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించేది లేదని అన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యమని అన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ఎన్ఆర్ఐ స్వర్ణ దామోదర్ రెడ్డి విరాళం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి దివంగత మాజీ ఎమ్మెల్యే కుందూరు మధుసూధన్ రెడ్డి కుమార్తె ప్రవాస భారతీయురాలు స్వర్ణ దామోదర్ రెడ్డి విరాళాలు అందించడం జరుగుతుందని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. స్వర్ణ దామోదర్ రెడ్డి గ్రామంలోని అన్ని కుల సంఘాలకు, ఆలయాలు నిర్మాణం కోసం తనకు తోచిన విధంగా విరాళాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విగ్రహాల కోసం రూ.1లక్ష ఒప్పుకుని రూ.50వేలు ఆమె ప్రతినిధి మసురం మనోహర్ ద్వారా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరక్టర్ వెంకన్న, వార్డు సభ్యులు రాజు, అరుణ్ కుమార్, వంశి, ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు ఆంజనేయులు, రాములు చారి, ఆగ చారి, సోమయ్య, సత్తయ్య, రామచారి, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్‌గడ్ ఆధ్వర్యంలో జఫర్‌గడ్‌లో, తమ్మడపల్లి గ్రామంలో ఎండ వేడిమి తట్టుకోవడానికి చిరు వ్యాపారస్తులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జఫర్‌గడ్ అధ్యక్షుడు మామిడాల పూర్ణచందర్ గొడుగులను పంపిణి చేయడం జరిగింది. స్వర్ణ దామోదర్ రెడ్డి గ్రామంలోని అన్ని కుల సంఘాలకు, ఆలయాలు నిర్మాణం కోసం తనకు తోచిన విధంగా విరాళాలు ఇస్తున్నారని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డైరక్టర్ లయన్ దాంశెట్టి సోమేశ్వర్, రాజు, సంతోష్ కుమార్, ముక్కాల భాస్కర్ రెడ్డి, కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రాజు, రొడ్డ రాజు, ఉప సర్పంచ్ ముక్కెర రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో రజత పతకాలు

**ప్రజాపక్షం/ములుగు:**రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ములుగు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులం కళాశాలకు చెందిన విద్యార్థినులు బండ లక్ష్మి ప్రసన్న, సులగురి హర్షితలు రజత పతకాలు సాధించినట్లు కోచ్ మామిడిపెల్లి రమేష్ తెలిపారు. జనవరి నెల 27 నుండి 29 వరకు సికింద్రబాద్ సౌత్ లాలాగూడ బాక్సింగ్ హాల్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో 19 సంవత్సరాల విభాగంలో 63 కెజిలలో లక్ష్మి ప్రసన్న, 91 కేజిలలో హర్షితలు అత్యంత ప్రతిభ కనబరిచి రజత పతకాలు సాధించినట్లు కోచ్ రమేష్ తెలిపారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ నర్మదా భాయ్, పిఈటిలు శ్రీలత, సమత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు అభినందించారు.

## రైతులు మక్కల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో శుక్రవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద రూ.25 లక్షలతో చేపట్టిన బీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన సందర్భంగా సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన పలు ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2400ల మద్దతు ధరతో మక్కలు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి సంబంధించి 37 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి కింద రూ.12 లక్షల 52 వేల విలువగల చెక్కులను ఆయన పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, డీసీవో కోదండ రాములు, తహశిల్దార్ రాజేష్ రెడ్డి, పీఐసి వేణుగోపాల్, మార్క్‌ఫెడ్ డీఎం రంజిత్ కుమమార్ రెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు, సీఈవో ప్రశాంత్, కంచనపల్లి సర్పంచ్ అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట మున్సిపాల్టీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయటం ఖాయమని పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, ఆర్టీఏ సభ్యుడు, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు లక్కరసు సూర్యవర్మ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిసి సెల్ కార్యాలయంలో నియోజకవర్గంలో 45 మంది కార్యకర్తలకు సిఎం రిలిఫ్ చెక్కులను పంపిణి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గంలోకాంగ్రెస్ రోజురోజుకు పుంజుకుంటుందన్నారు. ఇటివల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గణనీయమైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సిద్దిపేటలో హరీష్‌రావుకు సంబంధించిన వారు సిఎం రిలిఫ్ ఫండ్‌లో అవకతవకలకు పాల్పడ్డారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన వారికి సిఎం రిలిఫ్ ఫండ్ రెండు నెలల్లో అందచేస్తుందన్నారు. సిద్దిపేట నియోజక వర్గం ప్రజలకు విద్య, వైద్య విషయంలో సహకరించేందుకు ఎల్లప్పుడు ముందున్నారన్నారు. గతంలో కూడ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను అందచేసినట్లు తెలిపారు. తన ఇంటి వద్ద బిసి సెల్ కార్యాలయంలో నియోజవర్గంలోని ఎవరైన సిఎం రిలిఫ్ ఫండ్ సంబంధించిన ఇతర సమస్యలు చెప్పటానికి తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్క సతీష్, గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మంద పాండు, సదాశివరెడ్డి, అంజిరెడ్డి,చిరంజీవి. శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, రాములు, బాబా పాల్గొన్నారు.

## జనగామ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం /జనగామ :**జనగామ వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వయించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో రైతులు అత్యధికంగా మొక్కజొన్న సాగు చేశారన్నారు. ఒక్కసారిగా ధరలు తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అందుకే మొక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనానరు. 50 ఏండ్లుగా హమాలీలు ఇతర పనులు చేస్తున్న కార్మికులు లేక నష్టపోతున్నారన్నారు. మార్కెట్ నిర్వీర్యం అవుతుందన్నారు. మార్కెట్‌లో ప్రభుత్వ రంగ కొనుగోలు సంస్థలు ఏర్పాటు చేసి రైతుల సరుకులను కొనుగోలు చేయాలన్నారు. మార్కెట్‌లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, మార్కెట్‌లో మంచినీరు సబ్సిడీపై భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాంబరాజు యాదగిరి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చందునాయక్, సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, పార్టీ నాయకులు బూడిద గోపి, ఉపేందర్, బోడ నరేందర్, గంగాపురం మహేందర్, గండి అంజయ్య, తూడి దేవదానం, నాగరాజు, కాసాని పుల్లయ్య, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొట్ట కోసం కోటి తిప్పలు...



**ప్రజాపక్షం/ములుగు :**ములుగు జిల్లా గిరిజనులు, కూలీలు ఉండడం వలన పొట్ట గడవడం క ఓసం కూలీలు ఆటోల ద్వారా కూలికి పోతుంటారు. ఎక్కడ పని ఉన్న డబ్బులు వస్తాయని నిరుపేద కుటుంబాలకు కూలీలు ఆటోలు కూర్చొని పోతుంటారు. తిరుగు ప్రయాణం వస్తామని రాము అని కూడా తెలవదు. అలాంటి ప్రయాణం ఇబ్బందుల్లో ఉన్నప్పటికి పొట్ట గడవడం కోసం పూట గడుపుతుంటున్నారు. కానీ ఆటో డ్రైవర్లు మాత్రం కూలీలను ఇదే ఆసరాగా చూసుకొని ఇష్టం వచ్చినట్లు కూర్చుండబెడుతూ దాదాపు ఒక ఆటోలో ఆరుగురు ఆటోలో 15 మందిని కూర్చో బెట్టి ప్రయాణం చేస్తుంటారు. ఆటో డ్రైవర్లు మాత్రం భయం లేకుండా నడుపుతూ పొలాల వద్దకు పోతారు. కూలీలు మాత్రం డబ్బులు వస్తాయని ఆటో ఎలా ఉందని చూడకుండానే ఆటో ఎక్కుతుంటారు. కానీ ఆటోకు ఫిట్‌నెస్ బండి పేపర్లు డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నప్పటికి ఆటోలు మాత్రం తోలుతుంటారు. ఇలా ప్రమాదాలు జరిగినప్పుడు కూలీలకు ఏమి జరిగినా ఏమి రాదు. అందువలన సంబంధిత అధికారులు క్షుణ్ణంగా ఆటోలను పరిశీలించి ప్రయాణం చేసే విధంగా చూడాలని ప్రయాణికులు అంటున్నారు. . ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆటోలు ఎక్కువమంది ఎక్కకుండా చూడాలని ప్రయాణికులు అంటున్నారు.

## చెరువు కట్టపై కంప చెట్లు" పిచ్చి మొక్కల తొలగింపుకు ఏర్పాటు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రం లోని పాత చెరువు కట్టపై కంప చెట్లు పిచ్చి మొక్కలు ఉండడంతో, కట్టపై వెళ్లే చుట్టుపక్కల రైతులకు రాకపోకలు ఇబ్బంది కలగడంతో, స్థానిక సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు, స్పందించి, కంపచెట్ల, పిచ్చి మొక్కల తొలగించుటకు, ఏర్పాటు, చెరువులోని నీటి సామర్థ్యాన్ని పెంచుటకై, ఇరిగేషన్ ఏఈ ఈ కిషోర్ తో చెరువును పరిశీలించి, చెరువు తూము, మత్తడి మరమ్మత్తులను, నిర్మించుటకు, కొలతలు నిర్వహించి, పనులను చేపడతామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్ బోయిని సురేష్, గ్రామపంచాయతీ అటెండర్ ఎండి గౌస్, బర్రె రామ నర్సయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కజొన్న, ఐకేపీ, పీఏసీఎస్ సెంటర్లను తక్షణమే ప్రారభించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కజొన్న, ఐకేపీ, పీఏసీఎస్ సెంటర్లను తక్షణమే ప్రారభించాలని కోరుతూ తహశిల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా మక్కలు కొనుగోలు చేయాలన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఐకేపీ సెంటర్లను ప్రారంభించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుధాకర్, యాకయ్య, నరసింహ, చిరంజీవి, నాగరాజు, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కేంద్రానికి చెందిన చిలువేరు రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న 2010 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.45వేలు బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తోటి స్నేహితుడు రమేష్ మృతిచెందడం తీరని లోటని అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని ఎలాంటి సహాయ సహకారాలు అయినా చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని బండారుపల్లి గ్రామం వద్ద ప్రధాన రహదారి పక్కనే ఇటుక బట్టీలు ఏర్పాటుచేసి ప్రయాణికులతో చెలగాటమాడుతున్న ఇటుక బట్టీల యజమాని పరకాల నుండి ములుగు వరకు వాహనాల బస్సులు నిత్యం నడుస్తుంటాయి. రోడ్డు పక్కనే ఉన్న ఇటుక బట్టితో గాలికి దుమ్ము దూలి ఇసుక బట్టీలు కాలుస్తున్నప్పుడు వచ్చే చెడు వాసన, అలాగే మంటలు చెలరేపేతూ పనులు జరుగుతున్నాయి.ఇలా పనులు జరుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోడం లేదని ప్రయాణికులు అంటున్నారు. ఇటుక బట్టీల వలన వచ్చే లాభం ఏమిటో గాని ప్రయాణికులకు మాత్రం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని జాతీయ రహదారి పక్కనే ఏర్పాటుచేసిన ఇటుక బట్టీలను వెంటనే తొలగించి వేరే చోట ఉంచే విధంగా సంబంధిత అధికారులు చేయాలని అంటున్నారు.

**నిర్లక్ష్యంతోనే ఇటుక బట్టీల యజమాని ఇష్టారాజ్యం..**

అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇటుక బట్టిలా యజమాని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రోడ్డు పక్కనే ఇటుక బట్టీలను పెట్టి ప్రయాణికులకు ఇబ్బందికరంగా చేస్తున్నాడని వాసంపల్లి ఐలుమల్లు అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు పని నిమిత్తం టూ వీలర్ ద్వారా ములుగు ప్రయాణం చేస్తారని అన్నారు. వచ్చేది దుమ్ము, దూళి కళ్ళల్లో పడుతూ ప్రమాదం జరిగే అవకాశం ఉందని భయం భయంగా ఆ ఇటుక బట్టీల వరకు వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ప్రయాణం చేస్తున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పక్క నుండి ఇటుక బట్టీలను తొలగించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు అన్నారు.

## వరిధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ అండాలు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్ల మండలంలోని గిర్నితండా, మొండ్రాయి, పోలకొండ, రామవరం, పాకాల, కొడకండ్ల, నర్సింగాపురం, రంగాపురం, రేగుల గ్రామాలలో ఐకేపీ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆమె వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సన్న రకం వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన దాన్యం తీసుకురావాలని, అవసరమైన బస్తాలు, తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సర్పంచ్ మమత సతీష్, మాజీ సర్పంచ్ మధుసూధన్, మాజీ ఎంపీటీసీ యాకయ్య, రమేష్, ఆదయ్య, వెంకన్న, నాయకులు యుకేష్, మనోహర్, పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే కమిటీ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/జనగామ:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లాలో అధికారికంగా జిల్లా కమిటి ఏర్పాటు చేయాలని బిసి జెఎసి నాయకులు డిబిసిడబ్ల్యూ లక్ష్మి నరసింహరావును కోరారు. శుక్రవారం ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిసి జెఎసి నాయకులు మంగళంపల్లి రాజు, కొత్తపల్ల అభినాష్ నంద మాట్లాడుతూ సమాజ సంస్కర్త, బహుజన వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి తరానికి చాటి చెప్పేలా ప్రతి ఏటా జయంతి ఉత్సవాలు నిర్వయించాలన్నారు. ఉత్సవాల నిర్వాహణ కోసం కమిటి వేయడంతో పాటు అట్టాసంగా జరిగే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. కమిటి వేయడం ద్వారా ఉత్సవాలు క్రమ పద్దతిలో క్రమం తప్పకుండా చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం –/జనగామ :** జనగామ జిల్లా కలెక్టరేట్ ముందు శుక్రవారం చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి ప్రారంభించారు. కలెక్టరేట్‌కు వచ్చే సందర్శకుల దహార్ధి తీర్చడం కోసం ఈ చలివేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత పెరిగిన నేపధ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ పాలకమండలి ఆధ్వర్యంలోనే ఈ చలివేంద్రం కొనసాగనుందని జన సమూహం ఉన్న మరికొన్ని కేంద్రాల్లోనూ ప్రారంభిస్తామనానరు. ప్రతి రోజు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ భూషపర్వతాలు, కౌన్సిలర్లు బూడిద జ్యోతి, రామగళ్ల విజయ్, చేవెల్లి మధు, బిఆర్ఎస్ నాయకులు డి రాజు, మామిడాల రాజు, మున్సిపల్ మేనేజర్ గజ్జల రాములు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతనే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/జనగామ :** ప్రజల భద్రతనే ప్రభుత్వ ధ్యేయమని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ అన్నారు. 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 'ఆరైవ్ అలైవ్' కార్యక్రమం అమలుపై కలెక్టర్‌లోనే కలెక్టర్ చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 18 వరకు ఆరైవ్‌అలైవ్ కార్యక్రమాలను జిల్లాలో విస్తృత స్థాయిలో నిర్వయించాలన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు భద్రత సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా చేపట్టే ఆరైవ్‌అలైవ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలన్నారు. 13న అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు అధ్యక్షతన గ్రామ సభలు నిర్వయించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రమాణం చేయించాలన్నారు. ప్రజలకు అవగాహన పెరిగేందుకు ఎక్కువ మంది హాజరయ్యే విధంగా చూడాలన్నారు. అరైవ్‌అలైవ్ కార్యక్రమాలు పోలీస్, రవాణా, వైద్యారోగ్య విద్యా మిగతా అన్ని శాఖలు సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం పకడ్బందిగా చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీల్లోనూ అవగాహన కార్యక్రమం నిర్వయించాలన్నారు. రవాణా శాఖ అధికారులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని, పోలీస్ శాఖ రోడ్డు భద్రత నియమాల అమలు, స్పీడ్ కంట్రోల్ డ్రైవ్స్, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి వాటనిఇ తనిఖీ చేయాలన్నారు. ఆరోగ్య శాఖ ఆపత్కాల సమయంలో ప్రథమ చికిత్సపై శిక్షణ, అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వయించాలన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులక రోడ్డు భద్రతపై అవగాహన సదస్సులు, వ్యాస రచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వయించాలన్రాను. మున్సిపల్ ఆద్వర్యంలో రోడ్ల సంరక్షణ, ట్రాఫిక్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి పండరి చేతన్ నితిన్, ఆర్‌డిఓ వెంకన్న, ఆర్‌టిసి శ్రీనివాస్‌గౌడ్, విద్యాశాఖ ఏడి సత్యనారాయణమూర్తి, ఎక్సైజ్ ఎస్పీ అనిత, ఆర్‌టిఏ సభ్యులు అభిగౌడ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**మొబైల్ నెంబర్ల మార్పులుచేర్పులపై గ్రామ సభలు**


తెలంగాణ ప్రభుత్వ సూచనల మేరకు ఎరువుల బుకింగ్ యాప్‌లో మొబైల్ నెంబర్ల మార్పులు, చేర్పుల కోసం గ్రామాల వారిగా ఎఈఓలు ప్రత్యేక షెడ్యూల్ నిర్వయిస్తారని దీనిని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ తెలిపారు. రైతులకు ఎరువులు, నాణ్యమైనవి అందించే లక్ష్యంతో యాప్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధిక మోతాదులో ఎరువుల వాడకుండా సరిపోయే విధంగా ఎరువులు వాడాలన్నారు.

# ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ముదిరాజ్ జనసేన రాష్ట్ర అధ్యక్షుడిని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని మే తాము తీవ్రంగా ఖండిస్తున్నామని,హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అణచివేయాలని చూడటం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు యేషబోయిన శ్రీనివాస్ అన్నారు. హైదరాబాద్ లో ముదిరాజ్ నాయకులను అక్రమ అరెస్టుల నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గళమెత్తే నాయకులను అర్ధరాత్రి అరెస్టులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు.వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా, ముదిరాజ్ సామాజిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిని నిర్బంధించడం అంటే ఆ వర్గాల గొంతును నొక్కడమేనని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే పోలీసులతో భయభ్రాంతులకు గురిచేయడం రాజ్యాంగ విరుద్ధం అని, శాంతియుత నిరసనలను కూడా అనుమతించకపోవడం శోచనీయం అన్నారు. తక్షణమే ముదిరాజ్ జనసేన రాష్ట్ర అధ్యక్షుడిని ఎటువంటి షరతులు లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో అరెస్టులతో గొంతు నొక్కలేరు. అక్రమనిర్బంధాలను ఎదురించి ప్రజాపక్షాన నిలబడతాం.ఈ ముట్టడి కార్యక్రమంలో యెషబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, పిట్టలరమేష్ ముదిరాజ్, ఇండ్లకిరణ్ ముదిరాజ్, తోటి ముదిరాజ్ సోదరులు పాల్గొన్నారు.

# మొగుల్ల కుంట సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి




**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామ శివారులోని లక్ష్మీ తండ గ్రామశివారులోనిగల మొగుల్ల కుంట సమస్యను పరిష్కరించాలని శాలపల్లి గ్రామసర్పంచ్ కూరపాటి అశోక్ ఆద్వర్యంలో గ్రామ పరిధిలోని రైతులతో కలిసి వేలేరు మండల తహశల్దర్ హెచ్ కోమికి,ఎసై ఎ సురేష్‌కు విపతి పత్రం సమర్పించారు ఈసంధర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ శాలపల్లి గ్రామశివారులోని లక్ష్మీ తండ శివారులోగల మొగుల్లకుంటను లోడీసొసైటీద్వారా మరమ్మతు పనులు చేయుక్రమంలో భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన ఓవ్యక్తి మొగుల్లకుంట మొత్తం నాకే పట్టా ఉందని ఈకుంటలో ఎలాంటి మరమ్మతులు చేయకూడదని తెలియజేయడంతో మరమ్మతు పనులు నిలిపివేయడం జరిగిందని అన్నారు,ఇట్టి కుంటను 2016 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మిషన్ కాకతీయ రెండో విడుత కార్యక్రమంలో నాటి మాజీఉపముఖ్యమంత్రులు తాటికొండ రాజయ్య,కడియం శ్రీహరి ఆద్వర్యంలో అభివృద్ధి వృద్ధి పనులు చేయడం జరిగింది కనుక ఈకుంట ఆయకట్టు ప్రాంతంలో వెయ్యి ఎకరాలాలో దాదాపుగా మూడు వందల రైతుల కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి చేసుకుంటూ బ్రతుకున్నారు కనుక ఈప్రాంతాన్ని జిల్లా అధికారులు,రెవెన్యూ అధికారలు పరిశీలన చేసి ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని కోరారు ,కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కూరపాటి అశోక్,ఉపసర్పంచ్ ఎర్రగొల్ల రమేష్,కూరపాటి రమేష్,మల్లారం గ్రామ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్,మహేష తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి:** పాలకుర్తి ఎంఎల్‌ఏ యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝూన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని శివరామపురం గ్రామ పరిధిలోని సుభాష్ తండాకు చెందిన లకావత్ మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని సర్పంచ్ శీలా హేమలత రత్నాకర్‌రెడ్డి పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య లక్ష్మణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాయితోజు ఉపేందర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కోలన్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి వంగాల యాకమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించగా దశ దిన కర్మలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటా

### పాలకుర్తి ఎంఎల్‌ఏ యశస్విని రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి:** అనుమానాస్పందంగా మృతి చెందిన మహేశ్వరి కుటుంబానికి అండగా ఉంటానని పాలకుర్తి ఎంఎల్‌ఏ యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని ఏకే తండా గ్రామానికి చెందిన గుగులోత్ పూల్యా రజిత దంపతుల కుమార్తె మహేశ్వరి(చిట్టి) గురువారం అనుమానాస్పదంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎంఎల్‌ఏ మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం గ్రామానికి వెళ్లి మహేశ్వరి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహేశ్వరి మృతి వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. మహేశ్వరి ఎలా మృతి చెందిందని వివరాలు ఏమైనా తెలిసాయా అని అక్కడ ఉన్న పోలీసు అధికారులను అడిగారు. మహేశ్వరి మృతికి కారణమైన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులకు సూచించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆమె వెంట రవీందర్ రెడ్డి, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, నాయకులు పాల్వంచ కోటేశ్వరరావు, కాంచనపల్లి వనజారాణి, సుదర్శన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పివి టీకాతో క్యాన్సర్ వ్యాధి నివారణ



**ప్రజాపక్షం/ వరంగల్ :** హెచ్‌పివి టీకాతో క్యాన్సర్ వ్యాధి నివారించవచ్చని డిఐఓ డాక్టర్ ప్రకాశ్ అన్నారు. వరంగల్ జిల్లా లోని ఎస్ఆర్ఆర్ తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పివి వ్యాక్సిన్ సెంటర్ ను డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ రాకుండా నిరోధించుకోవచ్చున్నారు. 14 సంవత్సరాలు ఉన్న బాలికలకు ఈ టీకా ఎంతో అవసరమని, గర్భం దాల్చినపుడు క్యాన్సర్ రాకుండా ఎంతో ఉపయోగపడుతుందని, టీకాను ప్రతి బాలికకు తల్లిదండ్రులు శ్రద్ధ వహించి వేయించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ కొమురయ్య, స్థానిక వైద్యాధికారి డాక్టర్ అనిత , బిసి వెల్ఫేర్ మహాత్మ జ్యోతి పూలే రెసిడెన్షియల్ స్కూల్ నర్సింగ్ ఆఫీసర్స్ ప్రియాంక, పట్టణ ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు సంధ్య ,రాజేశ్వరి, అనిత, ఎంఎన్ఓ రామ రాజేష్ ఖన్నా, బిసి వెల్ఫేర్ స్కూల్ పిల్లలు, టీచర్లు పాల్గొన్నారు.